## ప్రతి రికార్డులు అప్డేట్ చేయాలి : డిఎల్‌పిఓ

**బంట్వారం,జనవరి 29 (ప్రభాతవార్త) :** గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి రికార్డుల ు అప్డేట్ చేయాలని డిఎల్‌పిఓ అనిత సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలలో ఉన్న ప్రతి రికార్డులన ు కార్యదర్శులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని తెలియజేశారు. తడిచెత్త పొడి చెత్తల ు వేరు చేస్తూ డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో పన ్నుల ు ఎప్పటికప్పుడు వసూలు చేసి 100% వసూలు చేసేలా చూడాలని ఆమె చెప్పారు ఇప్పటివరకు సర్పంచులు ఉన్న విధంగానే ఇక సైతం అదేవిధంగా పరిపాలన కొనసాగించేలా కృషి చేయాలని ఆమె తెలియజేశారు. గ్రామాల్లో తాగునీరు విద్యుత్ తదితర సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపీఓ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, ఆరిఫ్ అరుణజ్యోతి, గోపాల్, శేఖర్,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్

**వికారాబాద్,జనవరి 29, ప్రభాతవార్త:** ప్రజావాణిలో భాగంగా వచ్చిన దరఖాస్తుల ు సత్వ రంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చేసిన ప్రజా సమస్యలపై 205 ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తుల ు సంబంధిత అధికారులకు అందజేసి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యల ు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్‌శర్మ, లింగ్యా నాయక్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి



సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## మళ్లీ మనమే వస్తం.. ప్రజలు మనవద్దకే వస్తరు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు

**చేవెళ్ల, జనవరి 29 ప్రభాతవార్త :** మళ్లీ మనమే వస్తం.... ప్రజలు మనవద్దకే వస్తరు...రయ్‌మని ఉరికిన కారుకు సర్వీసింగ్ అవసరం పడదా..తాత్కాలిక బ్రేకులు వచ్చాయే తప్ప భూమి ఆకాశం కింద మీదపడ్డట్లు ఆగమాగం కావద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కేజీఆర్ గార్డెన్‌లో నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరై కార్యకర్తనుద్దేశించి మాట్లాడుతూ....స్వల్పతేడాతో 14 నియోజకవర్గాలు పోయామని, అందులో సగం గెలిచినా హంగ్ అసెంబ్లీ వచ్చేదన్నారు. దీనికి ఆగమాగమయ్యే ఆవసరం ఎంత మాత్రం లేదని, నిరాశ, నిస్పృహల నుంచి బయటకు రావాలని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ చెప్పిన మాటలు నిజమవుతున్నాయయని గ్రామాల్లో చాయా మంది రైతులు బాధపడుతున్నారని తెలిపారు. 450 సంక్షేమ కార్యక్రమాలను రూపొందించారు మన ప్రియతమ నేత కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు మనం పోరాడాలని తెలిపారు. హామీల అమలు కోసం వంద రోజులు ఇచ్చామన్నారు. మన ఆర్థిక పరిస్థితి బాగుంది కాబట్టి అప్పుడు మనకు అప్పులు ఇచ్చారన్నారు.వారు ఇచ్చిన హామీల అమలుకు లక్ష కోట్లు కావాలన్నారు. మనం 7500కోట్లు రైతుబంధును ఇస్తామంటే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆపారన్నారు. డబ్బులు రైతులకు ఎందుకు ఇవ్వలేదని మండిపడ్డారు. కేసీఆర్ ఫిబ్రవరి 1వ తేదిన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. 14 ఎండ్ల పాటు కారు ఢిల్లీ వరకు ఉరికింది... తెలంగాణ వ్యాప్తంగా తిరిగింది ప్రస్తుతం కారు సర్వీసింగ్‌కు మాత్రమే పోయిందన్నారు. ప్రజలు ప్రతి పక్ష పాత్ర ఇచ్చారు... అందులో బలంగా మన వాణిని విపిద్దామన్నారు. 2014 నుండి కసిగా పని చేశాం.. మీకు పాలించే సత్తా ఉందా అనేవారికి సమాధానం చెప్పేవిధంగా పని చేశామన్నారు. రేవంత్ రెడ్డి ఇస్తా అన్నా 15వేలు ఎక్కడా...7500కోట్లు70లక్షల మంది రైతులకు అకౌంట్‌లలో పడేవని, కాంట్రాక్టర్‌లతో మీటింగ్ పెడ్తారు... కానీ రైతులతో మీటింగ్ పెట్టరని విమర్శించారు. దావోస్‌లో పచ్చి అబద్దాలు రేవంత్‌రెడ్డి మాట్లాడారన్నారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడ్తాము అని అన్న కాంగ్రెస్‌ను మన ఓటుతో కొట్టి ఇంటికి పంపాలని తెలిపారు. గడ్డం ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి మేము సపోర్ట్ చేశామని, మొన్న అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ సామాన్య కార్యకర్త మాట్లాడే దానికంటే అధ్వానంగా ఉందన్నారు. తెలంగాణ వస్తే భూముల ధరలు పడిపోతాయన్నారు. కానీ ఇప్పుడు ఎలా ఉందని తెలిపారు. మహాలక్ష్మి అనే పథకంలో భాగంగా 1కోటి57లక్షల మంది మహిళలు మన రాష్ట్రంలో ఉన్నారని,వారందరూ 2500కోసం వేచి చూస్తున్నారని వెల్లడించారు. దానిలో కూడా కొర్రీలు పెడుతున్నారని మండిపడ్డారు. వచ్చేనెల కరెంట్ బిల్లు సోనియాగాంధీ కడతారు అని రేవంత్ అన్నారు... మేము అదేవిషయం అడిగితే విధ్వంసకర మనస్తత్వం ఉన్నవారు అలా మాట్లాడుతారు అని భట్టి అంటున్నారని అన్నారు. పార్లమెంటు కోడ్ రాకముందే హామీలను నెరవేర్చాలని సూటిగా ప్రశ్నించారు. బీజేపీ దేశానికి ఏమి చేసింది లేదన్నారు.

#### పార్టీ పటిష్టత కోసం పనిచేద్దాం

ఈ ఐదేళ్లు పార్టీ పటిష్టత కోసం పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో నిర్మించుకుందామని సూచించారు. పనిచేసే వారికే పదువలిస్తామని స్పష్టం చేశారు. పోయింది అధికారం మాత్రమేనని,, పోరాటట పటిమతగ్గలేదని, ఎన్నటికి తగ్గదన్నారు. అధికార ప్రతినిధులను నియమిస్తామని తెలిపారు. కేసీఆర్ తయారు చేసిన సైనికులు వందల మంది ఉన్నారని, ప్రజల పక్షాన రాబోయే ఐదేళ్లు గట్టిగా నిలబడాలని సూచించారు. అధికారం పోయిందన్న బాధతో ప్రజల్ని కించపరిచేలా ఎవరూ మాట్లాడవద్దని కోరారు. అదేవిధంగా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5లక్షలు అందజేత

**చేవెళ్ల, జనవరి 29 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫర్నీచర్(స్టడీ బెంచీలు) కోసం చేవెళ్ల జడ్పీటీసి మాలతి కృష్ణారెడ్డి రూ.5లక్షల చెక్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎంపీ గడ్డం రంజీత్‌రెడ్డిల చేతుల మీదుగా కళాశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుదూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని తెలిపారు.అనంతరం జడ్పిటిసి మాలతీ కృష్ణారెడ్డిని కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు.



చెక్కును కేటీఆర్ చేతుల మీదుగా అందజేస్తున్న దృశ్యం.

# చిల్లర రాజకీయాలు చేస్తున్నడనే మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని పార్టీ నుంచి వెళ్లగొట్టా

### మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, జనవరి 29. ప్రభాతవార్త :** ప్రజలు, అధికారుల వద్ద డబ్బులు వసూలు చేసి గుర్రెపు పందాలు, పేకాట రాయుడుగా మారిన మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని తానే బీఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లగొట్టానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మ ల్లారెడ్డి సంచలన వాఖ్యలు చేశారు. ఉమ్మడి మేడ్చల్ మండలంలోని మేడ్చల్ మం డలం, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల బీఆర్ఎస్ నాయకులతో సోమ వారం శామీర్‌పేట మండల పరిధి అల్యాబాద్‌లోని సీఎంఆర్ కన్వెన్షన్ హాలులో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి పాల్గొన్న మల్లారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంలో ప్రజలు తనను అనూహ్య మెజార్టీతో గెలిపించారని, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు తనతో పాటు పార్టీ వెన్నంటే ఉన్నారని ఒకమేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆయన తనయుడు, మేడ్చల్ జడ్పీ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి మాత్రమే పార్టీని విడారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తూ అధికా రులను, ప్రజా ప్రతినిధులను ఇబ్బందులకు గురి చేసి వారి వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడేవాడని, అక్రమ సంపాదన డబ్బుతో గుర్రెపు పందాలు, పేకాట ఆడుతూ పార్టీ ప్రతిష్టను దెబ్బదీశాడని ఆరోపించాడు. దీంతోనె ఆయనపై విపరీతమైన పిర్యాదులు అందాయని అందుచేతనే ఆయనను పార్టీ వీడేలా చేశానని అన్నారు.

అధికారంలోకి వచ్చిన యాభై రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరును ప్రజలు గమనిస్తున్నారని, యాభై రోజుల్లో యాభై మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ వారికి పరిపాలన చేయడం చేతకాదని ఎద్దేవా చేశాడు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పథకాలను వెంటనే అందజేశాయలని డిమాండ్ చేశాడు. మేడ్చల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్‌కు ఉన్న బలంతో వచ్చే ఎంపీ ఎన్నికల్లో విజయం తధ్యమని, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో కలిసి నడుచుకుని విజయం సాదిద్దామని అన్నారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్ని కల సయమంలో ఆకాశమే హద్దుగా అమలు కాని పథకాలు అంది స్తామని హామి ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం వాటిని ప్రజలకు అందించలేక పోతున్నారని ఎద్దేవా చేశారు.

**పేరు మార్చుకున్న దొంగ వజ్రేష్ యాదవ్... దర్గా దయాకర్‌రెడ్డి ఆరోపన**

మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ పేరు మార్చుకున్న దొంగ అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి అన్నాడు. జంగయ్య యాదవ్‌గా ఉన్న ఆయన వజ్రేష్ యాదవ్‌గా పేరు మార్చుకున్న ఆయనను ఎవరు గుర్తుపట్టరని ఎద్దేవా చేశారు. రైతుబందు రాలేదని అన్న రైతులను చెప్పుతో కొడతానన్న మంత్రి కొమడిరెడ్డి వెంకట్‌రెడ్డిని వదిలిపెట్టనని, ఆయన సంఘతేందో చూస్తానని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, జిల్లా రైతుబందు సమితి మాజీ అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, మున్సిపల్ చైర్మన్‌లు లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, దీపికా నర్సింహారెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, సర్పంచ్‌లు ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయనందరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భద్రారెడ్డి, శేఖర్‌గౌడ్, సంజీవ, రాజమల్లారెడ్డి,రమ, నీలిమ, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంపి టిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇక ప్రత్యేక పాలనే..

### ప్రత్యేకాధికారుల పాలనకు రంగం సిద్ధం
### ఇప్పటికే జాబితా రూపొందించిన యంత్రాంగం
### రేపటితో ముగియనున్న పాలకవర్గాల గడువు

**రంగారెడ్డి ప్రతినిధి,జనవరి29,ప్రభాతవార్త:** గ్రామాలో ప్రజాప్రతిసిధులుగా ఓ వెలుగు వెలిగిన గ్రామ ప్రథమపౌరులైన సర్పంచులు పదవీకాలం రేపటితో ముగియనుంది. దీంతో పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల నియామకానికి రంగం సిద్దమైంది.ఈ మేరకు జిల్లాలోని గ్రామ పంచాయతీలకు అవసరమైన నియామకాలు చేయాలనే ప్రభుత్వ సూచన మేరకు అధికారులు నిర్ణీత నమూనాలో జాబితా రూపొందించారు.ప్రతీ అధికారి హోదా,ఏ గ్రామానికి ప్రత్యేకాధిరిగా ఉంటారు,ఆయన ఫోన్ నెంబర్,నిర్వర్తించే శాఖ తదితర సమగ్ర సమాచారంతో నివేదిక సిద్ధం చేశారు.వచ్చేనెల ఒకటో తేది నుండి ప్రత్యేకాధిరులు గ్రామాలను సందర్శించి రికార్డులు స్వాధీనం చేసుకోవాలని,ఆయా పంచాయితీలపై అవగహన పెంచుకోవాలని ప్రభుత్వం నిర్దేశించనుంది.

#### ప్రత్యేకాధికారులు వీరే....

వివిధ విభాగాల్లోని అధికారులను పంచాయతీలకు ప్రత్యేకాధిరులుగా నియమించేందుకు అధికారులు జాబిత సిద్ధం చేశారు.

☛ఇందులో తహసీల్దార్,ఎంపీడీవోలు,మండల పంచాయతీ అధికారులు,పంచాయతీరాజ్ సహాయ ఇంజనీర్లు,గ్రామీణ నీటా సరఫరా శాఖ(మిషన్ భగీరథ)సహాయ ఇంజనీర్లు,సమగ్ర శిశు అభివృద్ధి సేవాసంస్థ(ఐసీడీఎస్) సూపర్‌వైజర్లు ఉన్నారు.

☛వీరితోపాటు మండల డిప్యూటీ తహసీల్దార్లు, విద్యాధికారులు,వ్యవసాయాధికారులు,పశువైద్యాధికారులు,ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు,ఉద్యాన అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు,మండల పరిషత్ సూపర్‌రింటెండెంటులు కూడా స్ధానిక పాలనలో కీలకంగా వ్యవహరింస్తారు.

☛అదేవిధంగా సీనియర్ అసిస్టెంట్లు,జూనియర్ అసిస్టెంట్లు,వ్యవసాయ విస్తరణాధికారులు,టైపిస్టులను కూడా ఆయా గ్రామపంచయతీల జనాభా దామాషా పద్ధతిన కేటాయించేందుకు జాబితా తయారు చేశారు.

☛ఆ జాబితాను ఇప్పటికే ప్రభుత్వానికి పంపించారు.

**కొత్త చట్టం ప్రకారం**

గతంలో సర్పంచుల పదవీకాలం ముగిసినా..ఎన్నికలు జరిగేంత వరకు వారినే పర్సన్ ఇన్‌చార్జీలుగా కొనసాగించారు.

☛2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పంచాయితీరాజ్ చట్టం తీసుకొచ్చింది.దీని ప్రకారం వరుసగా రెండు పర్యాయాలు రిజర్వేషన్లు అమలులో ఉంటాయి. అలాగే నిర్ధేశిత గడువు ప్రకారం ఎన్నికలు జరగకుంటే ప్రత్యేకాధికారుల పాలన కొనసాగించాలని పేర్కొంది. దీంతో కొత్త చట్టం ప్రకారం ప్రభుత్వం ప్రత్యేకాధికారుల పాలనవైపే మొగ్గుచూపుతుంది.

#### రిజర్వేషన్లు పాతవా...కొత్తవా...?

బీసీ గణన అధారంగా రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామి ఇచ్చింది.ఈ నేపథ్యంలోనే 2006నుండి కొనసాగిన బీసీ సర్పంచులు,వార్డు సభ్యుల రిజర్వేషన్ల వివరాలను ఇటీవల బీసీ కమిషన్ సేకరించింది.అయితే రిజర్వేషన్లు ఒక పర్యాయానికే పరిమితం చేయాలని ప్రభుత్వం భావిస్తే..అందుకు అనుగుణంగా చట్ట సవరణ చేయాలి.దీనికి శాసనసభ సమావేశాలు నిర్వహించాలి.చట్టాన్ని సవరించకుండా పాత విధానమే కొనసాగిస్తే ప్రస్తుతం రిజర్వుడ్ స్థానాల్లోని సర్పంచులు మరోసారి పోటీ చేసే అవకాశం ఉంటుంది.

## రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైంది

### సేవలకు మారుపేరు మేడిపల్లి ఫ్యామిలీ
### మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

**నందిగామ, జనవరి 29, ప్రభాతవార్త:** ఉమ్మడి అప్పారెడ్డి గూడ, వీర్లపల్లి గ్రామా ల అభివద్దే లక్ష్యంగా గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి శక్తివంతంలేకుండా కృష్ణ చేస్తానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌స్పష్టం చేశారు. సోమవారం నం దిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే మేడిపల్లి రాందేవ్‌రెడ్డి సతీమణి సరోజిని దేవి పేరుమీదుగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ఆయన ప్రారంభించారు. అప్పారెడ్డి గూడ సర్పంచ్ జెకె నరసింహులు ఆధ్వర్యంలో జరగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నీతికి నిజా యితికి ధర్మానికి సేవాగుణానికి మారేపేరు మేడిపల్లి కుటుంబమన్నారు. నిలువ నీడ లేని నిరుపేదలకు ఉదార స్వభావంతో ఇళ్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ భవనాలకు స్థలాలు కేటాయించి మానవ తామూర్తులుగా వెలుగొందారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైందని రాజకీయాలకు వివాదాలకు భేషజాలకు వెళ్ల కుండా క్షమశిక్షణతో సమస్యలపై చర్చించి పరిష్కరించుకుందామని గ్రామస్తులకు హితవు పలికారు. గోరంత సమస్య ఉండే కొండతా చేయొద్దని ఏ సమస్యఉన్న తెల్లకాగితంపై రాసి ఇవ్వడి శక్తివంచనలేకుండా కృషి చేస్తామనీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెవుపల్లి ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి ఎం ప్రియాంక మాజీ ఎంపిపి ఎం శివశంకర్ గౌడ్, మేడిపల్లి రవీందర్‌రెడ్డి, తాండ్ర అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కాశీనాథ్‌రెడ్డి ఎంపిటిసిలు కాట్నాలత, కొమ్ముకృష్ణ, చంద్ర పాల్‌రెడ్డి దేపల్లే కుమారస్వామిగౌడ్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు హరినాథ్‌రెడ్డి సర్పంచులు పాండురం గారెడ్డి, అంబటి ప్రభాకర్ ఉపసర్పంచ్ సీతారాం కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల బా ల్‌రెడ్డి బాబర్ అలీఖాన్ పసుల బుచ్చయ్య ఎస్ నవాజ్‌రెడ్డి శేఖర్‌గౌడ్ వెంకటరెడ్డి సత్య నారాయణగౌడ్, భగవాన్‌దాస్ మాణిక్యం ముచారక్ మల్లేష్ నవాబుపేట తేజ గౌడ్, మంకాల శ్రీశైలం బుగ్గ శ్రవణ్ సాములయ్య ప్రభాకర్ దయానంద్ తది తరులు పాల్గొన్నారు.



అప్పారెడ్డిగూడ మహిళా సమాఖ్య ప్రారంభోత్స వంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, ప్రభాతవార్త**

జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, డిసిపి నిఖిత, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసుల అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టె పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) పిసిఆర్, అట్రాసిటీ నివారణ చట్టంను ఖచ్చితంగ అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. రాచకొండ, సైబరాద్ సిపిల పరిధిలో ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతిపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉండకుండ వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కేసులపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు. నిబంధనల మేరకు బాధితులకు నష్టపరిహారం అందించటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడాలన్నారు. కేసులు పెట్టిన వారిపై ఒత్తిడిలు పెట్టకుండ పోలీసులు ఇతర శాఖల అధికారులు వారికి అండగ ఉండాలన్నారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కేసులు లేకుండ చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసులను దర్యాప్తు చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిసిపి నిఖిత, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఎస్సీ,ఎస్టీ కమిటీ మెంబర్లు వెంకటేశ, ధనరాజ్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, డిసిపి నిఖిత, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

## సర్పంచ్‌ల పనితీరు భేష్

### జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



**వికారాబాద్,జనవరి 29, ప్రభాతవార్త:** జిల్లాలో 5 సంవత్సరాల పద వీ కాలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన కృషి మరువ లేనిదని జడ్పీ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి అన్నారు. వారి పనితీరు చాలా బేషుగ్గా ఉందని కొనియాడారు. జిల్లాలో చాలా మంది సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధి కోసం సొంత భూములు అమ్ము కున్నారని, మరి కొందరు అప్పులు చేసి పనులు చేశారని అన్నారు. రేపటితో సర్పంచుల పదవీకాలం ముగుస్తునందున బాగా కష్టపడి పనిచేసిన సర్పంచులను సోమవారం ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. అలాంటి సర్పంచులకు సంబంధిత ఇంజినీర్లు, పంచాయతీ అధికారులు ఎంబీ రికార్డులు చేసి ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీరికి పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లినట్లు గుర్తుచేశారు. ఎంతో మంది కష్టపడి గ్రామాలను ఉన్న తంగా తీర్చిదిద్దారని, కొన్ని గ్రామాల సర్పంచులు అప్పటి ఎమ్మెల్యేల అండతో అక్రమాలకు పాల్ప డినట్లు మండిపడ్డారు. ప్రజా మద్దతు లేని అలాంటి వారికి ఎవ్వరి మద్ధతు ఉండదని తేల్చిచెప్పారు. బషీరాబాద్ మండలం బాద్లా పూర్ సర్పంచ్ నీలిభాయి అభివృద్ధి చేసి అప్పుల పాలైతే అడ్డమీద కూలీ పనిచేయడం తనను ఎంతగానో బాధించిందని అన్నారు. ఇలాంటి సర్పంచ్‌లు జిల్లాలో ఎంతో మంది ఉన్నారన్నారు. ఇలా చాలా మంది సర్పంచులు కూలీ పనులు, వ్యవసాయ పనులు చేశారన్నారు. అధికారులు పదవీ విరమణ చేసిన తర్వాత ఎలాగైతే సన్మానం చేస్తామో అలాగే గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన సర్ప రులను కూడా పదవీ నుంచి దిగిపోయే ముందు ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా పౌరసన్మానాలు చేయాలని పిలు పునిచ్చారు. ఐదేళ్ల పాటు చిత్తశుద్ధితో పనిచేసిన సర్పంచుల సేవలను ప్రజలు కూడా ఎప్పటికి గుర్తించుకోవాలని కోరారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న డిఆర్‌ఓ తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 129ఫిర్యాదులు అందినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు విచ్చేసి ధరఖాస్తులు,ఫిర్యాదులు అందజేసినందున సంబంధిత శాఖల అధికారులు స్పందించి వాటిని పరిష్క రించటానికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థుల ఆందోళన..ధర్నా




మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ధర్నా చేసిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థులు సోమవారం ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్స్, ఫీజురియంబర్స్‌మెంట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జి.కార్తిక్, రాథోడ్ సంతోష్‌ల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ విజయేం దర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. వసతి గృహాలు, గురుకులాలు, కెజిబివిలు, ఆశ్రమ పాఠశాలలు, కళాశాలల హాస్టల్స్ సంబంధించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్స్‌ను అందజేయాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ ఓటమిని జీర్ణించుకోలేక పోతున్న కెటిఆర్

### సిఎంపై వక్రీకరించి మాట్లాడటం శోచనీయం
### టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 29, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వ ఓటమిని మాజీ మంత్రి,ఎమ్మెల్యే కెటిఆర్ఎస్ జీర్ణించుకోలేక సిఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని, ఓటమి తరువాత పిచ్చిగా మాట్లాడుతున్నారని దీన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కెటిఆర్ ఆహంకార పూరిత మాటలు మాట్లాడుతున్నారని, సిఎంపై విమర్శలు చేయటాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత గులాబి పార్టీ కనుమరుగు అవుతుందని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇకనైనా ఇష్టానుసారంగ మాట్లాడటం మానుకోవాలని కాంగ్రెస్ సర్కార్‌ను విమర్శిస్తే ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని, సంక్షేమ పథకాలు అందించటానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు.

# గోపన్‌పల్లి మేళ్లకుంట చెరువును రక్షించాలి


మేళ్లకుంట అలుగు కాలువకు అడ్డంగా చేపడుతున్న నిర్మాణం

గచ్చిబౌలి, జనవరి 29 ప్రభాతవార్త: శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లిలో గల మేళ్లకుంట (దేవునికుంట) చెరువును రక్షించాలని కోరుతూ ప్రకృతి మిత్రా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమారం శేరిలింగంపల్లి తాహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి మిత్రా అధ్యక్షుడు రవీంద్రప్రసాద్ దుబే మాట్లాడుతూ శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 22లో గల మేళ్లకుంట చెరువు ఆక్రమణకు గురవుతుందన్నారు. చెరువు నీరు బయటకు వెళ్లే అలుగు మార్గంలో కాలువను పూడ్చి భారీ బహుళ అంతస్థుల నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. అలుగు నీటి కాలువ ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని, దీని కారణంగా వర్షాకాలంలో చెరువు నిండి అలుగు పారితే ఇబ్బందులు తప్పవని తెలిపారు. దీంతో పాటు చెరువు లోపలికి నీళ్లు వచ్చే కాలువను సైతం కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కనుమరుగు చేస్తున్నారని వాపోయారు. చెరువులోపలికి వరద నీరు వచ్చే కాలువకు అడ్డంగా ప్రహరీ నిర్మాణం చేపడుతున్నారని అన్నారు. గోపన్‌పల్లి రంగనాథస్వామి దేవాలయం గుట్టకింద ఉన్న మేళ్లకుంట చెరువుకు ఎంతో విశిష్టత ఉందని, గతంలో ఈ చెరువు నీటిని రంగనాథస్వామి ఆలయానికి వాడుకునే వారని, ప్రజల వాడుకలో సైతం ఈ చెరువును దేవునికుంటగా పిలుచుకుంటారని తెలిపారు. ప్రస్తుతం ఈ చెరువు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలను రక్షిస్తుందని తెలిపారు. ఎంతో విశిష్టత ఉన్న ఈచెరువు అలుగు కాలువను, చెరువులోకి వరద నీరు వచ్చే కాలువలను కాపాడి చెరువును రక్షించాలని కోరారు.

## నటుడు దుండిగల్ వినయ్‌రాజ్‌కు నంది అవార్డు



హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: సినీ నటుడు దుండిగల్ వినయ్‌రాజ్‌కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నంది అవార్డు అందుకున్నారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో దుండిగల్ వినయ్‌రాజ్‌కు అభిలాష సంస్థ నంది అవార్డు ప్రదానం చేసి సత్కరించింది. ఈ సందర్భంగా వినయ్‌రాజ్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వినయ్‌రాజ్ పలు సినిమాల్లో దేవుళ్ళ పాత్రలు పోషించారు. శ్రీ రంగనాయక చిత్రంలో విష్ణుమూర్తిగా నటించిన ఆయన రాముడు, కృష్ణుడు వంటి పాత్రలు కూడా చేయడం జరిగింది. 'హ్యాండ్సమ్ లుక్' చిత్రంలో హీరోగా నటించారని అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా.ఎస్.సరోజనమ్మ తెలిపారు. పౌరాణిక పాత్రులు చేయడంలో వినయ్‌రాజ్ ఈ తరానికి దొరికిన సినీ అణిముత్యమని ఆమె కొనియాడారు.

## సీతాఫల్ మండి కాంగ్రెస్ సమావేశానికి తార్నాక నుంచి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



తార్నాక, జనవరి 29 ప్రభాతవార్త: సితాఫల్ మండిలో సోమవారం జరిగిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశానికి తార్నాక నుంచి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. టీపీసీసీ కార్యదర్శి జీడీ అమర్‌నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీలో అధ్యక్షులు బ్రహ్మాజీ, శైలెందర్, కిషోర్ యాదవ్, శేఖర్, రవి, జాకిర్, సుధతో పాటు పలువురు పాల్గొన్నారు.

## భూదాన్ యజ్ఞబోర్డును పునరుద్ధరించాలి

అఖిల భారత సర్వసేవ సంఘ్



సమావేశంలో మాట్లాడుతున్న షేక్ హుస్సేన్, కృష్ణప్రసాద్ తదితరులు

హైదరాబాద్, జనవరి 29,ప్రభాతవార్త: గతబిఆర్ఎస్ ప్రభుత్వ ఉదాసీనతతో నిర్వీర్యమైన భూదాన్ యజ్ఞబోర్డును తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పునరుద్ధరించాలని అఖిల భారత సర్వసేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ, తెలంగాణ ప్రభారీ షేక్ హుస్సేన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు తెలంగాణ సర్వోదయ మండలి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శంకర్ నాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనికి షేక్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా ,తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు మోటూరి కృష్ణప్రసాద్ హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా షేక్ హుస్సేన్ మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగాన్ని అగ్నివీర్ వంటి తాత్కాలిక ఉద్యోగాలు ప్రవేశపెట్టి పటిష్టమైన రక్షణ వ్యవస్థను కేంద్రం ధ్వంసం చేస్తుందని మండిపడ్డారు. బిజెపి నేతల సంకుచితమైన రాజకీయాలతో దేశంలో మత విద్వేశాలను సృష్టిస్తూ భారతదేశ లౌకిక ప్రతిష్టను దెబ్బతీస్తుందన్నారు.

## అన్నదానం చేసిన టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు



గన్‌ఫౌండ్రి,జనవరి 29 ప్రభాతవార్త: టిఎన్‌జిఒ యూనియన్,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎం.ఎన్.జె క్యాన్సర్,నీలోఫర్ ఆసుపత్రి వద్ద రోగులకు సహాయకులకు డాక్టర్,సేవరత్నా, టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ అన్నదానం చేశారు.సంపూర్ణ మద్దతుతో సర్వశక్తిమంతుడు తనను ప్రతి సామాజిక కార్యక్రమాలల్లో ఎంచుకున్నట్లు చెప్పారు.తెలంగాణ మాజీ హోంశాఖ మంత్రి మహమ్మద్ అలీ ఆయురోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు,మహ్మద్ అబ్దుల్ ముజీబ్,బొల్లిగద్ద శంకర్,శ్రీధర్‌నాయుడు,ఆసుపత్రి కోశాధికారి శేఖర్,జిల్లా ఎపిఆర్‌ఓ వహిద్,ము స్తాఫా షరీఫ్‌పాల్గొన్నారు.

## నేడు మహేశ్వరంలో ఉచిత మెగా వైద్య శిబిరం

సైఫాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: అవేర్ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 30న మంగళవారం ఉచిత మెగా వైద్య శిభిరాన్ని మహేశ్వరంలోని భగవతిపురంలో నిర్వహిస్తున్నామని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మెగా వైద్య శిభిరంలో 5వేల మందికి పైగా పాల్గొనే అవకాశం ఉందని, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జెఎన్‌టియు వైస్-ఛాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి, ప్రభుత్వ విఫ్ రామచంద్రనాయక్ తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ శిభిరంలో అన్ని విభాగాల వైద్య నిపుణులు పాల్గొంటారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పికెఎస్ మాధవన్ నేతృత్వంలో ఆనేక సేవా కార్యక్రమాలను తరుచూ నిర్వహిస్తున్నామన్నారు.

## కార్యకర్తల కృషితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

చిక్కడపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: కార్యకర్తలు, నాయకులు చేసిన కృషి వల్ల రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్‌బాబు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు గుర్రం దినేష్, సురేందర్, శీలం సత్యనారాయణ, భాను, నరేందర్, పుస్తకాల కవిత, డిహెచ్. మధుమతి, సాల్మన్, జి.జయేందర్‌బాబు, హఫీజ్, రాజు, యాదగిరిగౌడ్, గిరి, శిశుకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలుపుదల

నిజాంపేట్, జనవరి 29, ప్రభాతవార్త : నేడు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సికర విల్లాస్ నుండి బాచుపల్లి సిగ్నల్ మెయిన్ రోడ్, బాచుపల్లి పోలీస్ స్టేషన్, లోటస్ ఫ్రైడ్, సాన్వి కన్ట్రక్షన్, కౌసల్య మణిదీపం, ఎస్‌వీఎం గ్రౌండ్, శ్రీరామ హోమ్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు, ప్రజలు సహకరించాలని ఏఈ శాంతకుమార్ ఒక ప్రకటనలో కోరారు.

# ప్రజావాణిలో సమస్యల వెల్లువ

కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిళ్లలో ఫిర్యాదులు


ఎన్నికలకు ముందు నిలిచిపోయిన రోడ్ల నిర్మాణాలపై గాజులరామారం ఉపకమిషనర్ మల్లారెడ్డికి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న రంగానగర్ సంక్షేమసంఘ అధ్యక్షులు బండారు వరప్రసాద్ గుప్తా, సంక్షేమసంఘ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, జనవరి 29 ప్రభాతవార్త : నగర శివారు కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలు వెల్లువెత్తాయి. గాజులరామారం సర్కిల్ నుండి వివిధ సమస్యలపై మొత్తం 12 సమస్యలపై ఫిర్యాదులు రాగా కుత్బుల్లాపూర్ సర్కిల్ నుండి ఫిర్యాదులు అందాయి. చింతల్ డివిజన్ రంగానగర్ కాలనీలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతిపాదనలు పూర్తయిన రోడ్డు పనులకు అప్పట్లో ఎన్నికలకోడ్ కారణంగా నిర్మాణ పనులను నిలిచిపోయాయి. ఈవిషయమై రంగానగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు బండారు వరప్రసాద్‌గుప్తా ఆధ్వర్యంలో స్థానికులు పెద్దఎత్తున గాజులరామారం మున్సిపల్ సర్కిల్(26) ఉపకమిషనర్ మల్లారెడ్డికి ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. తమకాలనీలో రోడ్ల నిర్మాణం, మరమమ్మత్తులను వెంటనే పూర్తిచేశాయని కోరారు. ఇంజనీరింగ్ విభాగం నుండి ఆరు ఫిర్యాదులు, పన్నుల విభాగం నుండి మూడు ఫిర్యాదులు, టౌన్‌ప్లానింగ్ విభాగం నుండి మూడు ఫిర్యాదులు వచ్చినట్లు సహాయ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఇక కుత్బుల్లాపూర్ సర్కిల్ (25)లో ఇంజనీరింగ్ నుండి, యుబిడి విభాగం , ఎలక్ట్రికల్ విభాగాలపై ఒక్కో ఫిర్యాదు వచ్చినట్లు సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మా తెలిపారు.

## ఇతర ప్రాణుల గురించి మానవుడు ఆలోచించాలి

త్రిదండి చిన జీయర్ స్వామి



బేగంపేట జనవరి 29,ప్రభాతవార్త : సాధారణంగా మానవసేవే మాధవసేవ అని అంటారని,ఎవరూ ఈ గ్రహం మీద నివసిస్తున్న ఇతర ప్రాణులు గురించి ఎవరూ ఆలోచించరు అని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి అన్నారు.సోమవారం బేగంపేట లో స్వామీజీ చేతుల మీదుగా అనంత రిహాబిలిటేషన్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన తన అనుగ్రహ భాషణం ఇస్తూ భగవంతుడు మనందరినీ సమా నంగానే సృష్టించాడన్నారు.మనం గాలి,నీరు మొక్కలు,జంతువులు,పురుగులు,ఇతర ప్రాణాల గురించి ఆలోచించాల్సి న సమయం ఇది అన్నారు.ఎందుకంటే మనం వాటితో కలిసి శాంతియుతంగా జీవిస్తున్నామన్నారు. మనుషులు మాత్రమే వైద్యుల వద్దకు,ఆస్పత్రులకు వెళ్తారు.కానీ జంతువులు తమకు అనారోగ్యం అనిపించినపుడు వాటికవే నయం చేసుకుంటాయన్నారు. ఒక కుక్క గానీ పిల్లిగానీ ఆరోగ్యం బాగోలేక పోతే ఏమీ తినకుండా ఉపవాసం చేస్తాయన్నారు. పచ్చగడ్డి తిని వాంతి చేసుకుంటాయన్నారు. ఇది ప్రకృతి సహజంగా అందించిన డీటాక్స్ ప్రక్రియ.మనుషులుగా మనం ప్రకృతిని చేసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. అట్టడుగు వర్గాల కోసం తరచూ వైద్య శిభిరాలు నిర్వహిస్తున్న వైద్యులు,దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు, వైద్యులు బొల్లినేని భాస్కరరావు, డా.గురవారెడ్డి,డా,వేదప్రకాష్,మైహోమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వర రావు,ఎంపీ టీ.జీ.వెంకటేష్,ఏఐజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి,మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తదితరులు పాల్గొని తమ సందేశాలను ఇచ్చారు.

## బిసిలకు ఉపముఖ్యమంత్రి, 5 మంత్రి పదవులు ఇవ్వాలి

బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త: మంత్రివర్గ విస్తీర్ణంలో ఉపముఖ్యమంత్రి పదవితోపాటు ఐదుమంత్రి పదవులు బిసిలకు ఇవ్వాలని జాతీయ బిసిసంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సిఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీకి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో కాచిగూడలో నిర్వహించిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఎన్నికల్లో బిసిలకు అనేక వాగ్దానాలు చేశాడని ఆవాగ్దానాలను సిఎం అమలు చేస్తారని ఆశిస్తున్నామన్నారు. మొదటి మంత్రివర్గంలో బిసిల ప్రాతినిధ్యం తక్కువగా ఉన్నందున త్వరలో జరిగే మంత్రివర్గ విస్త్రీర్ణంలో బిసిల ప్రాతినిధ్యం పెంచాలన్నారు. అలాగే త్వరలో భర్తీ చేయబోయే కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్లు, డైరెకన్టర్లు, మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలతోపాటు ఇతర నామినేటెడ్ పోస్టులల్లో బిసిలకు జనాభా ప్రకారం 50శాతం కేటాయించాలన్నారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, రామకృష్ణ, నందగోపాల్ పాల్గొన్నారు.

## మంచినీటి పైప్‌లైన్ మరమ్మత్తు చేయించిన కార్పొరేటర్


బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలోని 3.వ,వార్డు పరిధిలో మంచినీటి పైప్‌లైన్ మరమ్మత్తును చేయిస్తున్న కార్పోరేటర్ సంతోషి రాజిరెడ్డి

నార్సింగి, జనవరి 29 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని మూడో వార్డులో మంచినీటి పైప్‌లైన్‌కు కార్పోరేటర్ సంతోషిరాజిరెడ్డి దగ్గరుండి మరమ్మత్తు చేయించారు. కొన్నాళ్ల నుంచి మంచినీటి పైప్‌లైన్‌లో కలుషిత నీరు కలుస్తుందని స్థానికులు తెలుపడంతో స్పందించిన కార్పోరేటర్ వెంటనే జల మండలి అధికారులకు ఈ సమస్యను తెలిపింది. అధికారులతో చర్చించి వెంటనే ఆ పైప్‌లైన్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా ప్రతినిధిగా ఎంపికయ్యామని, ఆ బాధ్యతను సవ్యంగా పూర్తి చేసేందుకు నిరంతరం కష్టపడుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపించామని, ముఖ్యంగా భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, సీసీ రోడ్లు, మంచినీటి పైప్‌లైన్ పనులు, పార్కులు వంటి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కార్పోరేటర్ స్పందన పట్ల స్థానిక ప్రజలు సంతోషంను వ్యక్తం చేస్తున్నారు.



రహ్మత్‌నగర్ విజ్‌డమ్ హైస్కూల్‌లో గ్రాడ్యువేషన్ డే సందర్భంగా చిన్నారులకు పట్టాలు అందజేస్తున్న పాఠశాల కరెస్పాండెంట్ అగస్టీన్


అవంతినగర్ తోట సంక్షేమ సంఘం అధ్యక్షుని ఎన్నికల్లో ఎన్నికల అధికారికి నామినేషన్‌ను అందజేస్తున్న వెంకటేశ్వర్లు

## ఫిబ్రవరి 4న సంక్షేమ సంఘం ఎన్నికలు

యూసుఫ్‌గూడ, జనవరి 29, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే కాలనీ ఎన్నికల్లో భాగంగా మోతీనగర్ ప్రాంతంలోని అవంతి నగర్ తోట సంక్షేమ సంఘం ఎన్నికలు ఫిబ్రవరి 4వతేదీన నిర్వహించనున్నారు. ఇందుకు గాను సోమవారం నామినేషన్‌లను దాఖలు చేశారు. స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఎన్నికల అధికారులు దత్తాత్రేయ, ఎల్ఐసి కృష్ణాలకు ఇద్దరు అభ్యర్థులు వెంకటేశ్వర్లు, గోపాల్ చౌదరిలు నామినేషన్‌లు అందజేశారు. ఈనెల 31న అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఫిబ్రవరి 4వతేది ఆదివారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి అదేరోజు ఫలితాలు ప్రకటిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ లేని ప్రాంతాలు

దుండిగల్, జనవరి 29, ప్రభాతవార్త : సాధారణ మరమ్మత్తులో భాగంగా దొమ్మర పోచంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సురేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్1, 11కెవి ఏజీఎల్ గాగిల్లాపూర్, ఐడిఏ కేబుల్, ఐడిఏ దొమ్మర పోచంపల్లి, సత్యం, ఏజీఎల్ బౌరంపేట పీడర్ల పరిధిలోని దొమ్మరపోచంపల్లి గ్రామం, సారేగూడెం, రాజరాజేశ్వరి కాలనీ, అపురూపాకాలనీ, ఆంధ్రాబ్యాంక్, శ్లోకా స్కూల్, ప్రగతి మోడల్ స్కూల్, గండిమైసమ్మ ఎక్స్ రోడ్స్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

# మౌలాలి పారిశ్రామికవాడ చైర్మన్‌గా దాట్ల సత్యనారాయణరాజు


నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

హైదరాబాద్, జనవరి 29,ప్రభాతవార్త: మౌలాలి పారిశ్రామికవాడ నూతన చైర్మన్‌గా దాట్ల సత్యనారాయణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా మధుకర్‌రెడ్డి, కోశాధికారిగా కెవిన్ బెనోజ్, కార్యనిర్వాహక సభ్యులుగా వాసుదవేవగౌడ్, వివేకానంద, వెంకట బాలకృష్ణ, మాధవరెడ్డి,విక్రంలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పురేందర్ సోమవారం ప్రకటించారు. ఈసందర్భంగా పలువురు పరిశ్రమల యజమానులు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. అనంతరం నూతన చైర్మన్ మాట్లాడుతూ పారిశ్రామిక వాడ అభివృద్ధికోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడి పారిశ్రామిక వేత్తలు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా ధోరణితో ఉన్నారని వివరించారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా సత్యనారాయణరాజు గతంలో రెండు పర్యాయాలు వరుసగా చైర్మన్ బాధ్యతలు నిర్వహిర్తించించారు. ఆతర్వాత ఉత్తంరెడ్డి బాధ్యతలు చేపట్టగా ఇటీవల ఆయన పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం మూడోసారి చైర్మన్‌గా సత్యనారాయణరాజు ఎన్నికయ్యారు.

## అత్యాధునిక మార్చురీ ప్రారంభం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రస్టీలు

కంటోన్మెంట్, జనవరి 29 ప్రభాతవార్త: తిరుమలగిరి ఆర్టీసీ కాలనీలోని శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన అత్యాధునిక మార్చ్యురీని ఎంసీఈఎంఈ కమాండెంట్, లెఫ్టినెంట్ జనరల్ జేఎస్ సిదాన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్గ వాటిక వ్యవస్థాపక ట్రస్టీ అధ్యక్షుడు సురేందర్ పాల్‌సింగ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో మూడు మాన్యువల్ చితిల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. వాటిలో ఒకటి మహా ప్రస్థానం వద్ద ఉన్నదానితో సమానంగా ఉంటుందని తెలిపారు. మార్చురీలో నాలుగు మృతదేహాలు భద్రపరిచే సామర్థ్యం ఉందని తెలిపారు. రూ. 20లక్షలతో మార్చురీ ఏర్పాటు జరిపినట్లు తెలిపారు. సివిల్ పనులకు ట్రస్టీ రాయ్ గోయల్, జనరల్ బ్యాకప్ కోసం ట్రస్టీ జేసీ జోదాన్, సీసీటీవి కోసం ట్రస్టీ జయంత్ ఉదారంగా విరాళాలు అందించారని తెలిపారు. ఈసీజీ, రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, సీబీసీ, హెచ్‌బీఏ1సీ, ఛాతీ ఎక్స్‌రేలు వంటి ఖర్చుతో కూడుకున్న ఆరోగ్య పరీక్షలు అందించే ఎనీ టైమ్ క్లినిక్‌ని ప్రారంభించేందుకు కూడా ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. వీటికి మార్కెట్ ధరలో కేవలం 10 నుంచి 20 శాతం మాత్రమే చార్జీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రతిభను గుర్తించి గౌరవించడం ఉత్తమ సంస్కారం

వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్


గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ తదితరులు

చిక్కడపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: ప్రతిభను గుర్తించి గౌరవించడం ఉత్తమ సంస్కారమని, ఆ దిశగా కృషిచేస్తూ కళాకారులను గౌరవిస్తున్న మానస ఆర్ట్స సంస్థ నిర్వాహకులు అభినందనీయులు అని ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. సోమవారం శ్రీమానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శక, నిర్మాత, రచయిత, నంది అవార్డుగ్రహీత లక్ష్మణరేఖ గోపాలకృష్ణ రచించిన 'భారత కీర్తిమూర్తులు' గ్రంథావిష్కరణ కార్యక్రమం నిర్వాహక సంస్థ కార్యదర్శి రఘుశ్రీ ఆధ్వర్యంలో జరిగింది. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు కళావేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరై ఈ గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రముఖ రచయిత్రి, విద్యావేత్త ఆచార్య శరత్‌జ్యోత్స్నరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జివిఎల్.నరసింహారావు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ డాక్టర్ సిహెచ్.వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ అభినవ్ అభిలాషను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 29, ప్రభాతవార్త : కూకట్‌పల్లి జోనల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ ఐఎఎస్‌ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, కార్పోరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, దొడ్ల వెంకటేష్‌గౌడ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పోరేటర్ మాధవరం రంగారావుతో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, కూకట్‌పల్లి పార్ట్ డివిజన్ల అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు.

## ఒయులో సింతటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ప్రారంభం


ఒ.యూలో సింతటిక్ అత్లెటిక్స్ ట్రాక్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, విసి ప్రొ.రవీందర్ యాదవ్

తార్నాక, జనవరి 29 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.ఖేలో ఇండియా నిధులతో ఉస్మానియా యూనివర్సిటీ ఏగ్రౌండ్‌లో నిర్మించిన సింతటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌ను వైస్ చాన్సలర్ ప్రొ.రవీందర్ యాదవ్, డిప్యూటీ మేయర్ మెతె శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి మంత్రి కిషన్ రెడ్డి లాంఛనంగా ప్రాంరభించారు. ఒ.యూలో క్రీడాకారుల సౌకర్యం కోసం స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, అథ్లెటిక్స్ ట్రాక్, ఆర్ట్స్‌కాలేజ్‌కు లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు సాయికుమార్, రిజిస్టార్ ప్రొ.లక్ష్మినారాయణ, ఛీప్ ఇంజనీర్ కె.ఎల్ రాధిక, ఫిజికల్ ఎడ్యూకేషన్ డైరెక్టర్ ప్రొ. రాజేష్ కుమార్‌తో పాటు పలువురు అద్యాపకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడాలి : సాగర్‌గౌడ్


బండ్లగూడ కార్పోరేషన్‌లో ప్రభుత్వ భూములను కబ్జా కాకుండా చూడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ సాగర్‌గౌడ్

నార్సింగి, జనవరి 29 ప్రభాతవార్త : గండిపేట మండలం బండ్లగూడ కార్పోరేషన్ సికిందర్‌గూడలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలని కోరుతూ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు కార్పోరేటర్ సాగర్‌గౌడ్ వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా సాగర్‌గౌడ్ మాట్లాడుతూ గత కొంత కాలంగా సికిందర్‌గూడాలోని ఎకరాల కొద్ది ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, నకిలి పత్రాలతో ఎలాంటి అనుమతులు లేకుండానే లేఔట్ చేసి, ప్లాట్లను విక్రయిస్తున్నారని తెలిపారు. కోట్ల రూపాయల విలువైన భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించి, దాన్ని మైనార్టీల కోసం స్మశాన వాటిక, ప్రభుత్వ గృహాల పథంక, యువత, ప్రజాభవనం, ప్లేగ్రౌండ్‌లకు కేటాయించా లని కలెక్టర్‌ను కోరినట్లు వివరించారు. అలాగే ఆర్డీఓ, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్‌లకు కూడా ఫిర్యాదు చేసినట్లు సాగర్‌గౌడ్ తెలిపారు.



ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వికారాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ నర్సింహరెడ్డి

## తెలంగాణ ఉద్యమకారుల సభకు రావాలి

**వికారాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ నర్సింహరెడ్డి**

**కోట్‌పల్లి, జనవరి 29, ప్రభాతవార్త;** ఆదివారం నాడు చేవేళ్ళ పార్లమెంట్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞత సభకు పెద్ద ఎత్తున్న ఉద్యమకారులు తరలిరావలని తెలంగాణ ఉద్యమ ఫోరం వికారాబాద్ నియోజక వర్గ ఇంచార్జీ పి,నర్సింహరెడ్డి అన్నారు. సోమవారం నాడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని మార్యదపూర్వకంగా కలిసి చేవేళ్ళలో జరిగే సభకు రావలని కోరడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పార్లమెంట్ ఇంచార్జీ యాలాల మహేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి రమేష్, ఉద్యమకారుల ఫోరం చేవేళ్ళ మండల అధ్యక్షులు కరికె మల్లేష్, మండల కార్యదర్శి శివగల సత్యానందం, చేవేళ్ళని యోజక వర్గ నాయకులు మేడిపల్లి నర్సింలు, బేగరి ప్రకాష్, తదితరులు ఉన్నారు,

## నేడు దెబ్బడగూడకు మంత్రి శ్రీధర్‌బాబు రాక

**కందుకూరు, జనవరి 29, ప్రభాతవార్త:** మండల పరిదిలోని దెబ్బడగూడ గ్రామంలో 30 వతేదీ మంగళవారం మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు చేతులమీదుగా వివిద అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్తాపనలు చేయడం జరుగు తుందని స్తానిక సర్పంచ్ ఏనుగు శ్రావనిజంగారెడ్డి, జెడ్పి మాజీ ఫ్లోర్‌లీడర్ కాంగ్రెస్ ప్రచారకమిటీ సభ్యులు జంగారెడ్డిలు తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈకార్యక్రమం సందర్భంగా రూ 50 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో చేపట్టే సిసి రోడ్డు నిర్మానం పనులను శంకుస్తాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిదులు మాజీ ప్రజా ప్రతినిదులు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సమగ్రయాజమాన్య పద్ధతులతో మంచి దిగుబడులు



వేరుశనగ సాగును పరిశీలిస్తున్న కోఆర్డినేట్ లక్ష్మణ్ శాస్త్రవేత్త యమున

**ధారూర్, జనవరి 29, ప్రభాతవార్త:** సమగ్రయాజమాన్యపద్ధతులతో మంచి దిగుబడి వస్తుందని తాండూర్ నిర్వాహకులు కోఆర్డినేటర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. సోవవారం మండల పరిదిలోని రాంపూర్ తండాలో వేరుశనగ సాగుచేసిన రైతు భీమ్లానాయక్ పొలంలో క్షేత్ర ప్రద ర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వేరుశనగ దిగుబడి నిలకడగా ఉందని దీనిని పెంచాల్సిన అవసరం ఎంతైన ఉందని రైతులకు సూచించారు. అదేవిధండా వేరుశనగ ఆవశ్యకతను రైతులకు వివరించారు. వేరేశనగ పంటలో కలుపు నీటి సమగ్ర ఎరువుల యాజమాన్యం మరియు జిప్సం యొక్క ఆవశ్యకతను గుర్తించి క్లుప్తంగా వివరించారు. అనంతరం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త యమున మాట్లాడుతూ వేరుశనగ పంటలో ఆశించే వివిద రకాల చీడపీడలైన లద్దె పురుగు యాజమాన్యంలో భాగంగా రైతులు పురురును ఆశించిన పువ్వులను గుర్తించి సరైన మందులను పిచికారీ యాల్సిందిగా సూచించారు. అలాగే తామర పురుగులు తెల్లదోమ పచ్చదోమ సమగ్ర యాజమాన్య చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంతోష్ వివిధ గ్రామాల రైతులు గ్రామపెద్దలు మరియు గ్రామాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**కుల్కచర్ల; జనవరి 29 ;ప్రభాతవార్త;** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి మండల పార్టి అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు బ్లాక్‌బి అధ్యక్షుడు కరె భర త్‌కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని కుస్మసముద్రం గ్రామంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడి మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులతో పాసవ్వాలని అందుకు స్టడీ మెటీరియల్ దోహదపడుతుందని తెలిపారు. పరీక్షలు దగ్గర పడుతున్నాయని ఇప్పటికంటే ఎక్కువగా శ్రద్దతో చదవాలని తెలిపారు. భవిష్యత్ ఉన్నతికి పదవ తరగతి తొలిమెట్టు అని ఇప్పుడు చదువుకు అలవాటు పడితేనే ముందు ముందు ఉన్నత స్థానానికి చేరుకుంటారని తెలిపారు. బాబు శ్రీరామ్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్‌పేట్‌లో కడా ప్రత్యేక అధికారి పర్యటన



పాఠశాల అవరణను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

**బొంరాస్‌పేట్, జనవరి29, ప్రభాతవార్త :** కొడంగల్ ఏరియా అభివృద్ధి అథారిటీ (కడా) ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి సోమవారం బొంరాస్‌పేట్ మండలంలో పర్యటించారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేయబోతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని వచ్చే విద్యాసంవత్సరం 2024-25 నుండి తరగతులను నిర్వహించేందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల అవరణలో అవసరమైన సదుపాయాలు, తరగతి గదులను అయన పరిశీలించారు. అనంతరం మండల వ్యాప్తంగా అభివృద్ధి పనులకు అవసరమైన ప్రభుత్వ భూములను అయన పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దార్ కావలి రవి, ఎమ్ఎం హరిలాల్, అనిల్‌కుమార్, ఆర్ఐ రవిచారి, మండల సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో హాజరుకావాలి

**పదవతరగతి విద్యార్థులకు అవగాహన శిక్షణ**

**ట్రస్మా ఆధ్వర్యంలో హాజరైన వందలాది మంది విద్యార్థులు**

**ఆమనగల్లు, జనవరి29, ప్రభాతవార్త:** పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా లక్ష్య సాధన కోసం ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని వ్యక్తిత్వ వికాస ప్రేరణ నిపుణులు డాక్టర్ గంప నాగేశ్వర్‌రావు, డాక్టర్ భువనగిరి ఫణి పవన్‌శాస్త్రీ అన్నారు. విషయ పరిజ్ఞానం పెంపొందించుకుంటేనే భవిష్యత్తులో విజయాలు సులువుగా సాధించి ఉన్నత స్థానానికి చేరుకుంటామని, తరగతి గదిలోనే పరిజ్ఞానం లభ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని భవాని గార్డెన్స్ ఫంక్షన్ హాలులో సోమవారం పదవతరగతి విద్యార్థులకు మోటీవేషనల్ తరగతులు నిర్వహించారు. హైదరాబాద్ నగరానికి చెందిన బాలాపూర్ వాగ్దేవి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ అవగాహన సదస్సుకు ఆమనగల్లు డివిజన్ ట్రస్మాకు చెందిన పలు పాఠశాలల పదవతరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరైనారు. ట్రస్మా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సిద్దాల బీరప్ప, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. వెంకటయ్య, ఆమనగల్లు డివిజన్ అధ్యక్షులు యు. శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గంప నాగేశ్వర్‌రావు, ఫణి పవన్‌శాస్త్రీలు వార్షిక పరీక్షలలో అవలంభించవలసిన పద్దతులు, సూచనలు వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావద్దని, మంచి మార్గం గురించి వివరిస్తూ వారికి ఉన్నత విద్యలో మార్గాలపై అవగాహన చేపట్టాలన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తుపై కలలు కన్నాలని, వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడి చదువుకోవాలని సూచించారు. పదవ





ఆమనగల్లులో పదవతరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులతో ట్రస్మా సభ్యులు

తరగతి అనంతరం ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు పై చదువులపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. విజయమే లక్ష్యంగా ప్రణాళికబద్ధంగా చదువులను కొనసాగించాలని, ఆదర్శనీయులను అనుసరిస్తూ ఉన్నత విద్య కొనసాగించాలన్నారు. భూతంలా మారిన సెల్‌ఫోన్‌ల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, పరీక్షల సమయంలో ఇది తీరని నష్టాన్ని చేకూరుస్తుందని నాగేశ్వర్‌రావు, ఫణి పవన్‌శాస్త్రీలు అన్నారు. అనంతరం వాగ్దేవి జూనియర్ కళాశాల యాజమాన్యం పోలోజు రవికుమార్, తిప్పర్తి నర్సింహ్మారెడ్డిలు ప్రసంగించి పరీక్షలలో విద్యార్థులు అవలంభించవలసిన పద్దతులను వివరించారు. కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు అవ్వారి నీరంజన్, చుక్కా అల్లాజీగౌడ్, గోలి శ్రీనివాసులు, ఆంజనేయులు, మహమూద్, అవ్వారి శివలింగం, శ్రీరామ్, తిరుమల్లేశ్, బిజు జోసెఫ్, జంగయ్య, కమటం శేఖర్, ఉపాధ్యాయుల బృందం బోడ నరేష్, చలం, లింగం, గడ్డం వెంకటేశ్ తదితరులు ఉన్నారు.



డిప్యూటి తహసీల్దార్‌ను సన్మానిస్తున్న సొసైటి డైరెక్టర్ రత్నమ్మ

## డిప్యూటి తహసీల్దార్‌కు అవార్డు రావడం సంతోషకరం

**కుల్కచర్ల; జనవరి 29 ;ప్రభాతవార్త;** కుల్కచర్ల మండల కేంద్రంలో డిప్యూటి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రమేష్‌కుమార్‌కు ఉత్తమ అవార్డు రావడం సంతోషకరమని ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ తుప్పలి రత్నమ్మ అన్నారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయనను ఘనగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ రైతులకు ధరణి సమస్యలపై సహకారాలు అందిసున్నారని తెలిపారు. విధుల పట్ల అంకితభావంతో ఉంటూ సేవలందిస్తున్న రమేష్‌కుమార్‌కు అవార్డు అలంకరణ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఉత్తమ ఉపాధ్యాయులు వికారాబాద్ ఎస్‌జిటియు మండల అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, దోరెపల్లి నర్సిములు, శివాని బాలమణి, దోరెపల్లి అంజి, ఈశ్వరమ్మ, గజ్జి బాలయ్య, శ్రీనునాయక్, భాస్కర్‌నాయక్ మరియు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి



జూబ్లీహిల్స్ పాఠశాలలో మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న విద్యార్థులు

**కీసర, జనవరి29, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని జూబ్లీహిల్స్ పాఠశాల చైర్మన్ హరశ్చంద్రప్రసాద్ అన్నారు. సోమవారం రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో క్రీడా వినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక, శారీరక వికాసానికి దోహదపడుతాయని తెలియజేశారు. తమ విద్యార్దులు వివిద క్రీడలలో పాల్గొంటూ ఎన్నో బహుమతులను పొందుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్దులను తలిదండ్రులు ప్రోత్సహిస్తున్నందుకు వారిని అభినందిస్తూ ఇలాగే వారిని ప్రోత్సహించాలని పాఠశాలలో నిర్వహించే సహ పాఠ్య కార్యక్రమాలు కూడా ముఖ్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా కార్ట్ వీల్, దాండియా, సైకిల్ స్టంట్స్, హూప్ డ్రిల్, షాట్‌పుట్, లాంగ్ జంప్, జిమ్నా స్టిక్, తైక్వాండో ట్రిపుల్ జంప్, టైర్ క్లైంబింగ్, స్టీపుల్ చేస్ (సైనిక విన్యాసాలు) తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుని, అశ్చర్యపరిచాయి. చివరగా విద్యార్దుల తల్లిదండ్రులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించగా వారు ఎంతో ఆనందంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం వారికి, విద్యార్దులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచరిత, ఆకడమిక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమోద్ శామ్ బోయిస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందిస్తున్న తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

**కొడంగల్, జనవరి 29ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా గౌరవ అధ్యక్షులు సుంకరి వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బాకా రం మల్లయ్య, హకీం బాల్‌రాజు కోరారు. ఈ మేరకు వారు సోమవారం పట్టణంలోని కడా కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొడంగల్ తాలూకా పరిధిలో నెలకొన్న విద్యారంగ సమస్యలు, ఈ ప్రాంత అభివృద్ధి, ఉద్యోగ, ఉపా ధ్యాయ, పెన్షనర్స్ సమస్యలపైన వినతిపత్రం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి బాకారం మొగులప్ప, కొడంగల్ తపస్ సంఘం అధ్యక్షులు కె.నారాయణ, టి.రాములు, కృష్ణయ్య, పృధ్వీసింగ్, బాకారం చంద్రశేఖర్ తదితరులున్నారు.



పెద్దేముల్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

## జడ్‌పిటిసి ధారాసింగ్ ఆధ్వర్యంలో క్రీడలు

**పెద్దేముల్, జనవరి 29, ప్రభాతవార్త:** పీసిసి ప్రధానకార్యదర్శి, జడ్‌పిటిసి ధారాసింగ్ అధ్వర్యంలో పెద్దేముల్ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన క్రీడలను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. అంతేగాకుండా క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని, అందుకు క్రీడలను నిర్వహిస్తున్న జడ్‌పిటిసి ధారాసింగ్ అభినందనీయులని కొనియాడారు. ధారాసింగ్‌ను ఆదర్శంగా తీసుకొని మరికొందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్‌కుమార్, వైస్ యంపిపి మధులత, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, కాంగ్రెస్‌పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, మండల అధ్యక్షులు గోపాల్, మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, ప్రదానకార్యదర్శి పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, కో ఆప్షన్ సభ్యులు నసీర్, మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, మాజీ మర్కెట్ కమిటి ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, మాజీ యంపిటిసి విద్యాసాగర్, నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, కోహీర్ రవి, రుద్రారం మహిపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, శేఖర్, మాజీ సర్పంచ్ బాబుసింగ్, పీఈటీలు, ఉపాధ్యాయులు, నాయకులు మైపూస్, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మండలంలోని చైతన్యనగర్‌లో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.

## గ్రామదేవత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, జనవరి 29, ప్రభాతవార్త:** గ్రామదేవత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో నిర్వహించిన ఊరడమ్మ జాతర ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ధారాసింగ్, వైస్‌యంపిపి మధులత, సర్పంచ్ ఆర్.శ్రావన్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు, సొసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి, నాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, కందనెల్లి కిరణ్, సంగెం వెంకటయ్య, మైపూస్, మౌలానా, సాయిపూర్ బాల్‌రెడ్డి, పట్లోల్ల నర్సిములు, బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం



గ్రామపంచాయతీ భవనం ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

**షాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** షాబాద్ మండల కేంద్రంలోని చెర్లగూడ గ్రామంలో సోమవారం నూతన గ్రామపంచాయతీ భవనం జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కౌకుంట్ల పుష్పమ్మ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో నూతన గ్రామపంచాయతీ ఏరా టైన కొంతకాలంలోనే గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. చెర్లగూడ, ఆస్పల్లిగూడ మధ్య వంతెన నిర్మాణం, సీసీ రోడ్డు, వీధి దీపాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. ఈకార్యక్రమలో ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేందర్‌రెడ్డి, వెంకటయ్య, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గూడూరు నరసింగరావు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, గ్రామపెద్దలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయడం తగదు

**కొడంగల్, జనవరి 29ప్రభాతవార్త** గ్యాస్ ఏజెన్సీల నిర్వహకులు సిలెండర్‌ల కొరత పేరుతో వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఎంఐఎంపార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే.గుల్షన్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు గ్యాస్ ఏజెన్సీల సిబ్బంది కమర్షియల్‌గా వినియోగదారులకు అందించే సిలెండర్లను బహిరంగ మార్కెట్‌లో హోటళ్ళు, టిఫిన్ సెంటర్లకు అమ్ముకుంటూ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొడంగల్, కోస్గి, బొంరాస్‌పేట్ పట్టణాల్లో గల భారత్, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీల్లో సిలెండర్ల కోసం వినియోగదారులు బుక్ చేసుకున్నా సిబ్బంది ప్రతి రోజునో స్టాక్ పేరుతో బహిరంగంగా మార్కెట్‌లో అధిక ధరకు ఇష్టానుసారంగా విక్రయాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలి

**యాచారం జనవరి29, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16 గ్రామీణ బందు విజ యవంతం చేయాలని వ్యకాస నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో బందుకు సంబంధించిన కరపత్రాలను ఇంటి ఇంటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్యలు మాట్లాడుతూ...బిజెపి నూతన వ్యవసాయ చట్టాలను తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులు ఐన అంబానీ ఆదానీలకు అప్పచెప్పడం కోసం ప్రయత్నం చేస్తుందని దీంతో రైతులను వారిపోలంలో కూలీలుగా మార్చే పద్ధతి తెచ్చి వారిని బిచ్చ గాల్లుగా మార్చే విధంగా చర్యలు తీసుకుంటూన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయకుండా విస్మరిస్తూ ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడం కోసం మళ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చూస్తుందని అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బందును జయపద్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మయ్య, సర్పంచ్ భాషయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు చందు ,సిఐటియూ మండల కన్వీనర్ అరుణ, ఐద్వా జిల్లా నాయకురాలు వెంకటయ్య, గీత కార్మిక జిల్లా కార్యదర్శి జంగయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ సత్యం, నరసింహ, రమేష్, ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు రమేష్ ,ప్రభాకర్, జంగయ్య, రాజిరెడ్డి, గణేష్, శేఖర్, కృష్ణ, యాదగిరి, భాష సాయి, ప్రేమ్ రవి, తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

**తపస్ మండల అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్**

**బొంరాస్‌పేట్, జనవరి29, ప్రభాతవార్త :** కొడంగల్ ప్రత్యేక అధికారి (కడా) వెం కట్‌రెడ్డికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బొంరాస్‌పేట్ మండల అధ్యక్షులు బాకారం చంద్రశేఖర్ విద్యారంగం తోపాటుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలపై వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యల పరిష్కరం, విద్యారంగంలో పాఠశాల ల్లో మౌళిక సదుపాయాల కల్పించం, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు ఇక్కడి నుండి తరలిపోయిన గురుకుల పాఠశాలలను మండలంకు తిరిగి తెప్పించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను పూర్తిచేసి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలన్నారు. జీఓ 317 ద్వార స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. జోన్2లో ఆగిపోయిన ఎస్ఎ, జిహెచ్ఎం ప్రమోషన్లకు ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ ప్రకటించి బదిలీలు,( పమో షన్లు నిర్వహించాలి. పెన్షనర్ల వేతనాలు ఇతర బిల్లుల చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రత్యేక అధికారులకు, సిఆర్‌టి, పిజిసిఆర్‌టిలకు వేతనాలను సకాలంలో చెల్లించాల న్నారు. ప్రభుత్వం సిపిఎస్ విధానంను రద్దుచేసి ఓపిఎస్ విధానంను అమలు చేయాలని అన్నారు. వెనకబడిన ప్రాంతం పాలమూరుకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వార రైతులకు సాగునీరు అందిండంతోపాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ కొడంగల్ అధ్యక్షులు కెనారాయన్, వెంకటయ్య జిల్లా అధ్యక్షులు, మల్లయ్య, బాల్‌రాజ్ జిల్లా ఉపాధ్యాక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యెన్కెపల్లి మైసమ్మ తల్లి బోనాలు



యెన్కెపల్లి గ్రామంలో మైసమ్మ తల్లికి బోనాలు ఎత్తుకున్న మహిళలు, జాతరలో పాల్గొన్న అశేష భక్త జనం

**మొయినాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండలం యెన్కెపల్లి గ్రామంలో మైసమ్మ తల్లి బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకోసారి జరుపుకునే పోచమ్మ, మైసమ్మ తల్లి బోనాలు ప్రతి ఇంటా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ నెల 28 ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించగా, సోమవారం 29న మైసమ్మ తల్లిబోనాలు అట్టహాసంగా జరుపుకున్నారు. యెన్కెపల్లి గ్రామంలో మైసమ్మ తల్లి బోనాలు ఏర్పాట్లను యెన్కెపల్లి ఎంపిటిసి రితీష్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు దగ్గర ఉండి పర్యవేక్షించారు. మహిళలు, యువత బోనాల సంబురాల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకుని మహిళలు మైసమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు సమర్పించుకున్నారు. గ్రామస్తులంతా మైసమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లేలా చూడాలని కోరుతూ బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ప్రతి రెండు సంవత్సరాలకోసారి జరుపుకునే ఈ బోనాల జాతరలో పెద్ద చిన్న అనే తేడా లేకుండా బంధుమిత్రులతో కలిసి ఆనందపరవశంతో మునిగిపోయారు.

## విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక అలవాటు చేసుకోవాలి



అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

**మొయినాబాద్, జనవరి 29 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక అలవాటు చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల చేవెళ్లకి గాంధీ కింగ్ ఫౌండేషన్ సంస్థ ప్రొ.ప్రసాద్ గొల్లనపల్లి, చికాగో ల్యూనైస్ యూనివర్శిటీ ఆప్తమాలజీ డిపార్ట్‌మెంటు క్లినికల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీరామ్ శెట్టి, సిఎస్ఆర్ భాస్కర్ హాస్పిటల్ డా.క్రాంతి సోమవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హింసామార్గాన్ని వదిలి మహాత్మా గాంధీ చూపిన మార్గంలో అహింస వాదంతో, శాంతి యుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు నేర్చుకుంటే భవిష్యత్తు తరాలలో సమాజం మంచి నడవడికతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో ఉంటుందని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జనవరి 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల కారణంగా మంగళవారం పలు గ్రామాలు, కాలనీల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఇ సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ 33/11 కెవి ఉపకేంద్రం పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణం, బాలాజీనగర్, శివారెడ్డిగూడ, మారుతీనగర్, మైసమ్మగుట్టకాలనీ, ఘణాపూర్, తహశీల్ కార్యాలయం, యాదాద్రిరెసిడెన్సీ, బందారి బ్లోస్సం అపార్ట్‌మెంట్, హెపిసిఎల్ కంపెనీ, దానో కంపెనీ, యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, కెవిఎల్ఆర్‌నగర్, పారిశ్రామిక, వాణిజ్య సరీ ్వసులకు కరెంటు ఉండదని తెలిపారు. అంకుశాపూర్ విద్యుత్ ఉపకేంద్రం 33/11 అంకుశాపూర్ 11కెవి ఫీడర్ పరిధిలో మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ నిలిపి వేస్తున్నామని అంకుషాపూర్, ఎదులాబాద్ గ్రామాల్లో మూడు గంటల పాటు కరెంట్ ఉండదని ఏఇ సతీష్‌కుమార్ కోరారు.

## ఘనంగా అమ్మానాన్న పూజా దినోత్సవం

**షాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో అమ్మానాన్న పూజా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం సంత్ శ్రీ ఆశారామ్ జీ ఆశ్రమం, శంషాబాద్ యొక్క సాధకుల ద్వారా జరుపబడింది. ఈకార్యక్రమంలో షాబాద్‌లోని శ్రీచైతన్య హై స్కూల్, మౌంటీసరి స్కూల్, నవజీవన్ స్కూల్, ధ్యానహిత హై స్కూల్, కస్తూర్బాగాంధీ, జడ్పీహెచ్ఎస్ బాయ్స్, గర్ల్స్, శిశుమందిర్ స్కూల్స్ నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు వారి తలి ్లదండ్రులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పిల్లలు అమ్మానాన్న గొప్పతనాన్ని వారు చేస్తున్న త్యాగాలను తెలుసుకున్నారు. పూజ చేసినప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లలని హృదయానికి హత్తుకున్నప్పుడు ప్రతి ఒక్కరి కంటిలో ఆనందభాష్పాలు కనపడ్డాయి. నిజంగా ఇది ఒక అద్భుత దృశ్యం అందరూ కళ్లారా చూశారు. పిల్లలు పెద్దలు అక్కడికి వచ్చిన ముఖ్యఅతిథులు అందరూ ఎంతో సంతోషపడ్డారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్ డే బదులుగా మనం అమ్మానాన్న పూజా దినోత్సవంగా జరుపుకోవాలని ఆశ్రమం వారు ఈ కార్యక్రమం ద్వారా సందేశం ఇచ్చారు. ఎందుకంటే నిజమైన ప్రేమ తల్లితండ్రులు ఇవ్వగలరు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ అమర్నాథ్, రాజేందర్, పరమేశ్వర, శరద్, మనోజ్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులను దీవిస్తున్న తల్లిదండ్రులు

